# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 355 పేజీలు - 6 గురువారం 14 నవంబర్ 2024


## ఇందిరా గాంధీ తిరిగొచ్చినా ఆర్టికల్ 370 పునరుద్ధరించబోం: అమిత్ షా

తొలి అక్షరం/జమ్ము,నవంబర్13: కేంద్రపాలిత ప్రాంతం జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దుపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. దివంగత ఇందిరా గాంధీ స్వర్గం నుంచి తిరిగొచ్చినా..ఆర్టికల్ 370 పునరుద్ధరించబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ.. పదేళ్ల సోనియా గాంధీ-మన్మోహన్ సింగ్ పాలనలో ఉగ్రవాదులు సులభంగా జమ్ముకశ్మీర్‌లో ప్రవేశించి బాంబు దాడులకు పాల్పడ్డారని విమర్శలు గుప్పించారు. శ్రీనగర్‌లోని లాల్ చౌక్‌ను సందర్శించిన సందర్భంగా తాను భయపడ్డానని కాంగ్రెస్ నేత, కేంద్ర మాజీ మంత్రి సుశీల్‌కుమార్ షిండే చేసిన వ్యాఖ్యలపై షా స్పందిస్తూ.. షిండే జీ, మీ మనవళ్లతో కలిసి ఇప్పుడు కాశ్మీర్‌కు వెళ్లండి, మీకు ఎటువంటి హాని జరగదు' అని అన్నారు.



- దేశీయంగా మరో 75వేల మెడికల్ సీట్ల పెంపు
- పేదలకు ఆరోగ్యం చేరువ చేయాలన్న లక్ష్యం
- దర్భంగా ఎయిమ్స్ శంకుస్థాపనలో ప్రధాని మోడీ

## ఇక ప్రాంతీయ భాషల్లోనూ

# వైద్య, విద్య

తొలి అక్షరం/పాట్నా,నవంబర్13: త్వరలోనే హిందీ సహా పలు భారతీయ భాషల్లో వైద్య విద్య అందుబాటు లోకి వస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇందుకోసం ప్రయత్నాలు ప్రారంభించామని అన్నారు. దేశీయ భాషల్లో వైద్యవిద్య వల్ల సామాన్యలుకు అందుబాటులోకి రావడమే గాకుండా, వైద్య సేవల్లో నాణ్యత పెరుగుతుందని అన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా లక్ష మెడికల్ సీట్లను జోడించామని.. రాబోయే ఐదేళ్లలో మరో 75 వేల మెడికల్ సీట్లు అందుబాటులోకి తీసుకొస్తామని వైద్య విద్యార్థులకు ప్రధాని హామీ ఇచ్చారు. దేశంలో 1.5 లక్షలకు పైగా ఉన్న 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు' బడుగు బలహీనవర్గాలకు మెరుగైన సేవలందిస్తున్నాయని తెలిపారు. దేశంలో దాదాపు నాలుగు కోట్ల మంది ప్రజలు దీని ద్వారా ప్రయోజనం పొందుతున్నారన్నారు. దర్భంగా చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీ అక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ప్రధాని మోదీ ఎయిమ్స్ దర్భంగాను ప్రారంభించారు. 1260 కోట్ల రూపాయలతో భాగల్‌పూర్ ఎయిమ్స్‌కు శంకుస్థాపన చేశారు. ఆరోగ్య రంగంలో ప్రధానంగా ఐదు అంశాలపై మా ప్రభుత్వం కృషి

వివరాలు 2లో

## మరోమారు మహారాష్ట్ర ప్రచారంలో

# సీఎం రేవంత్

- ర్యాలీలు, కార్నర్ మీటింగ్‌లలో పాల్గొనే ఛాన్స్



తొలి అక్షరం/న్యూఢిల్లీ,నవంబర్13: రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో వున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోమారు మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొనబోతున్నారు. అక్కడ కాంగ్రెస్ కూటమికి ప్రచారం చేయనున్నారు. ఇప్పటికే ఓ మారు ప్రచయారం నిర్వహించారు. ఢిల్లీలోనే ఉన్న సిఎం బుధవారం రాత్రి మహారాష్ట్రకు చేరుకుంటారు. మంగళవారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఆయన హస్తిన పర్యటనకు బయలుదేరారు. మంత్రివర్గ విస్తరణ, స్థానిక సంస్థల ఎన్నికలు, కుల గణన వంటి కీలక అంశాలపై కాంగ్రెస్ పెద్దలతో చర్చలు జరిగాయి. అనంతరం సీఎం రేవంత్ రాత్రి ఢిల్లీలోనే

వివరాలు 2లో



## 21, 22 తేదీల్లో రాష్ట్రపతి పర్యటన

- అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్13: ఈ నెల 21, 22 తేదీల్లో రెండు రోజులపాటు నగరంలో భారత రాష్ట్రపతి ముర్ము పర్యటించనున్న నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారుల తో సమావేశమయ్యారు. కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేందుకు మాన్యువల్ ప్రకారం తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ఆమె ఆదేశించారు. పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని అన్నారు. అగ్నిమాపక

వివరాలు 2లో

## కేసీఆర్ ఫార్మాసిటీపై ముందు చూపుతో

# వ్యవహరించారు



- నివాసాలు లేని చోట డిజైన్ చేశారు
- హైదరాబాద్‌లోనే 40శాతం భారత దేశంలో బల్క్ డ్రగ్స్ ఉత్పత్తి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్13: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఫార్మా సిటీ ఏర్పాటు విషయంలో ఎంతో ముందు చూపుతో వ్యవహరించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ముచ్చర్లలో ఫార్మా పార్క్ పెట్టి అక్కడ నివాసాలు రాకుండా, 50 ఏళ్ల పాటు ఎలాంటి సమస్య లేకుండా ఫార్మా సిటీని డిజైన్ చేశారని కేటీఆర్ గుర్తు చేశారు. కొడంగల్‌లో ప్రజల తిరుగుబాటు, పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్ అంశం, రాష్ట్రంలో భూసేకరణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న దురాగతాలపై తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఫార్మా స్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ రంగంలో మన హైదరాబాద్ లో ఐడీపీఎల్‌ను అప్పటి ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయి. ఐడీపీఎల్ సంస్థ ఎంతో మందికి గొప్ప వాళ్లను తయారు చేసింది. రెడ్డి ల్యాబ్ ఓనర్ సహా చాలా మంది ఐడీపీఎల్ నుంచి వచ్చారు. 40 శాతం భారత దేశంలో బల్క్ డ్రగ్స్ ఉత్పత్తి హైదరాబాద్‌లోనే జరుగుతుందని గర్వంగా చెబుతున్నా. కరోనా సమయంలో పారాసిటామల్ టాబ్లెట్స్ కావాలని అమెరికా అధ్యక్షుడు కూడా అడిగారని కేటీఆర్ గుర్తు చేశారు. హైదరాబాద్ ఫార్మా స్యూటికల్ రంగంలో లీడర్‌గా తయారైంది. దాన్ని మరింత పెంచాలని కేసీఆర్ నిర్ణయించారు. అదే విధంగా తెలంగాణను ఫార్మా రంగంలో రారాజు చేసేందుకు కేసీఆర్ ఎంతో ముందుచూపుతో ఫార్మాసిటీ ప్లాన్ చేశారు. తెలంగాణ ఏర్పడిన వెంటనే మనం పంచాయితీలు పెట్టుకోకుండా తెలంగాణలో పెట్టుబడులను ఆహ్వానించాలని కేసీఆర్ మాకు చెప్పారని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ ఏర్పడిన కొత్తలోనే చైనాలో జరిగిన వరల్డ్ ఎకానమీ ఫోరమ్ సమావేశానికి కేసీఆర్ వెళ్లారు. చైనా ప్రపంచానికి తయారీ రంగంలో లీడర్ ఎట్ల అయిందని కేసీఆర్ రెండు రోజులు అక్కడే ఉండి పరిశీలించారు.

వివరాలు 2లో

## దేశంలో ఇక బుల్డోజర్

# న్యాయం చెల్లదు

- జడ్జిలా వ్యవహరించే అధికారం లేదు
- ఇది రాజ్యాంగ ఉల్లంఘన కిందకే వస్తుంది
- నిందితులు అయినంత మాత్రాన ఇళ్లు కూల్చేస్తారా
- రాష్ట్రాల బుల్డోజర్ న్యాయంపై సుప్రీం ఆగ్రహం
- చర్యలు తీసుకునే అధికారులపై పెనాల్టీ
- ఆక్రమణదారులకు తీర్పు వర్తించదు
- సుప్రీం ధర్మాసనం కీలక తీర్పు...




## వికారాబాద్ ఘటనపై

# ప్రభుత్వం సీరియస్

- కుట్రలు చేసిన బిఆర్ఎస్‌ను వదిలేది లేదు
- దాడులతో రాష్ట్రాన్ని అప్రతిష్ట చేసే యత్నం
- దాడిని కెసిఆర్ ఎందుకు ఖండించడం లేదు
- దాడులు చేస్తే మిన్నకుంటామనుకుంటే మూర్ఖత్వమే
- రాష్ట్రంలో పరిశ్రమలు రావడం బిఆర్ఎస్‌కు ఇష్టం లేదు
- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పరిశ్రమలు రావాల్సిందే
- వేర్వేరుగా ఘాటుగా హెచ్చరించిన భట్టి,కోమటిరెడ్డి, పొంగులేటి



తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్13: వికారాబాద్ ఘటనపై ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సహా పలువురిని అరెస్ట్ చేయగా, పట్నంకు 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ క్రమంలో లగచర్ల గ్రామంలో జరిగిన ఘటనపై దర్యాప్తు వేగవంతం చేసింది. బిఆర్ఎస్‌ను వదిలిపెట్టే ప్రసక్తి లేదని మంత్రులు హెచ్చరించారు. ఇప్పటికే ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు ఘాటు హెచ్చరికలు చేశారు. తాజాగా డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి, పొంగులేటిలు ఘాటుగా స్పందించారు. వేర్వేరుగా మాట్లాడుతూ బిఆర్ఎస్ కుట్రలను ఛేదిస్తామని అన్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడి చేయించింది

వివరాలు 2లో

## బుల్డోజర్ ఇప్పుడు గ్యారేజ్‌లో ఉంటుంది

- సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్



తొలి అక్షరం/లక్నో, నవంబర్ 13 : బుల్డోజర్ ఇప్పుడు గ్యారేజ్‌లో ఉంటుందని ఉత్తరప్రదేశ్‌కు చెందిన సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ అన్నారు. 'బుల్డోజర్ న్యాయం'పై సుప్రీంకోర్టు తీర్పును ఆయన స్వాగతించారు. ఇకపై పేదల ఇళ్లను కూల్చివేయలేరంటూ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వంపై మండిపడ్డారు. నవంబర్ 20న ఉప ఎన్నికలు జరుగనున్న కాన్పూర్‌లోని సిసామావు అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన ర్యాలీలో అఖిలేష్ యాదవ్ మాట్లాడారు. 'సుప్రీంకోర్టు ఏం చెప్పిందో మీకు తెలిసి ఉండాలి. ఈ ప్రభుత్వానికి ప్రతీకగా మారిన బుల్డోజర్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యానించింది. ఈ తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టుకు ధన్యవాదాలు' అని అన్నారు. కాగా, ఇళ్లు కూలగొట్టే వారి నుంచి ఏమి ఆశించాలి? అని అఖిలేష్ యాదవ్ ప్రశ్నించారు. 'ఇప్పుడు వారి బుల్డోజర్ గ్యారేజ్‌లో ఉంటుంది. పేదల ఇల్లు ధ్వంసం చేయలేరు' అని అన్నారు. సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొన్న కవి ప్రదీప్ పంక్తులను కూడా అఖిలేష్ యాదవ్ ప్రస్తావించారు. 'ప్రతి ఒక్కరూ ఇంటి కోసం కలలు కంటారు. ఆ ఇంటి కల నెరవేర్చుకోవాలని ప్రతి వ్యక్తి కోరుకుంటాడు' అని అన్నారు. సీఎం యోగి ప్రభుత్వంపై ఇంతకంటే బలమైన విమర్శలు ఉండబోవని మండిపడ్డారు.

## పట్నం నరేందర్‌రెడ్డికి 14 రోజుల రిమాండ్

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్13:** భారాస నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. వికారాబాద్ జిల్లా లగచర్లలో అధికారులపై దాడి ఘటనలో నరేందర్‌రెడ్డి ప్రమేయం ఉందనే ఆరోపణల నేపథ్యంలో పోలీసులు అరెస్ట్ చేశారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం కొడంగల్ కోర్టులో హాజరుపరిచారు. అనంతరం న్యాయస్థానం అతనికి ఈనెల 27 వరకు రిమాండ్ విధించింది. దీంతో నరేందర్‌రెడ్డిని చర్లపల్లి జైలుకు తరలించనున్నారు. లగచర్ల ఘటనలో మంగళవారం 16 మందిని రిమాండ్‌కు తరలించిన పోలీసుల.. బుధవారం మరో నలుగురిని అరెస్ట్ చేశారు. వీరిలో ప్రధాన నిందితుడు సురేశ్ సోదరుడితో పాటు మరో ముగ్గురు ఉన్నారు.

## మరోమారు మహారాష్ట్ర ప్రచారంలో సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

బస చేశారు. అనంరతం బుధవారం సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రకు బయలుదేరారు. మహారాష్ట్రలో ఇండియా కూటమి తరఫున ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు వారం రోజులు మాత్రమే సమయం ఉండడంతో అన్ని పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలో తన ప్రచారంలో ముందుకు తీసుకెళ్లిన రేవంత్ రెడ్డికి ఉన్న క్రేజ్‌ను ఉపయోగించుకునేందుకు మహాకూటమి నేతలు సిద్ధమయ్యారు. తెలంగాణ తరహాలో సక్సెస్ మంత్రం సిద్ధం చేయాలని మహా అఘాది నేతలు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రచార వ్యూహాలు, అనుసరించాల్సిన విధివిధానాలను కూటమి నేతలకు వివరించనున్నారు. మహారాష్ట్రలో ర్యాలీలు, రోడ్లు, షోలు, కార్నర్ మీటింగ్‌లకు సంబంధించిన కార్యక్రమాలను నేతలకు సీఎం వివరించనున్నారు. అక్కడ ఎన్నికల ప్రచారంలో కూడా పాల్గొననున్నారు. అనంతరం తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు. మహాకూటమి తరపున భారీ ర్యాలీలు, రోడ్ షోలు, కార్నర్ మీటింగ్ లు ప్లాన్ చేస్తున్న తరుణంలో వచ్చే వారం సీఎం మరోసారి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి వెళ్లనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## 21, 22 తేదీల్లో రాష్ట్రపతి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

శాఖ అవసరమైన సిబ్బందితో పాటు అన్ని వేదికల వద్ద తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, టెండర్లను ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. వైద్యారోగ్యశాఖ సహాయక సిబ్బందితోపాటు అర్హులైన వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రాష్ట్రపతి బస చేసే ప్రదేశం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఓంజఆ శాఖను ఆదేశించారు. అన్ని వేదికల వద్ద అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖ ను ఆదేశించారు. డీజీపీ జితేందర్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, డీజీ అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ బీ వెంకటేశం, ప్రొటోకాల్ డైరెక్టర్ వెంకట్ రావు, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హరీశ్, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## కేసీఆర్ ఫార్మాసిటీపై ముందు చూపుతో వ్యవహరించారు

(మొదటి పేజీ తరువాయి)



ఒకే చోట 70 వేల ఎకరాల తయారీ రంగం ఉన్న ప్రాంతాన్ని పరిశీలించి ఎందుకు అక్కడ ఆ విధంగా ఏర్పాటు చేశారో తెలుసుకున్నారు. స్కేల్ ఆఫ్ ఎకానమీ ఉండే విధంగా అన్ని సంస్థలు ఒకే దగ్గర ఉండే విధంగా చేస్తే ప్రయోజనం ఉంటుందని చైనా వాళ్లు కేసీఆర్‌కు చెప్పారు. దీంతో హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత ఫార్మా పారిశ్రామిక వేత్తలతో కేసీఆర్ సమావేశమయ్యారు. వాళ్లు కూడా ఒకే చోట ఫార్మా కంపెనీలు పెట్టాలని కోరారు. దీంతో కేసీఆర్ ఎంతో ముందు చూపుతో వ్యవహరించారు. ముచ్చర్లలో ఫార్మా పార్క్ పెట్టి అక్కడ నివాసాలు రాకుండా, 50 ఏళ్ల పాటు ఎలాంటి సమస్య లేకుండా ఫార్మా సిటీని డిజైన్ చేశారని కేటీఆర్ పేర్కొన్నారు. మూడు హెలికాప్టర్లలో పారిశ్రామిక వేత్తలను తీసుకెళ్లి ముచ్చర్లలో ఫార్మా సిటీకి ప్లాన్ చేశారు. దాదాపు 8 ఏళ్లు కష్టపడి 14 వేల ఎకరాలను మేము సేకరించాం. అప్పుడు ఇదే కాంగ్రెస్ నాయకులు, ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను రెచ్చగొట్టారు. ఫార్మా సిటీ వస్తే మీ ప్రాంతం కాలుష్యం అవుతుందని వాళ్లను రెచ్చగొట్టారు. కానీ ఈ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే తుగ్లక్ మాదిరిగా ఏం తెలుసుకోకుండా ఫార్మా సిటీ రద్దు అన్నారని కేటీఆర్ తెలిపారు.

## ఇక ప్రాంతీయ భాషల్లోనూ వైద్య, విద్య

(మొదటి పేజీ తరువాయి)

చేస్తోందన్నారు. నిరుపేదలకు మంచి ఆరోగ్య సౌకర్యాలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ప్రధాన మంత్రి అన్నారు. దర్భంగా ఎయిమ్స్ బీహార్ ఆరోగ్య రంగంలో భారీ మార్పు తీసుకువస్తుందని ఆయన అన్నారు.దేశప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడం, వారి జీవితాలను సులభతరం చేయడం మా ప్రధాన కర్తవ్యమని ప్రధాని మోదీ అన్నారు. దర్భంగా ఎయిమ్స్ నిర్మాణంతో మిథిలా, కోసి, తిర్హట్ ప్రాంతాలతో పాటు, పశ్చిమ బెంగాల్, అనేక పరిసర ప్రాంతాల ప్రజలకు ఆరోగ్య సౌకర్యాలు ఉంటాయి. పొరుగు దేశం నేపాల్ నుండి వచ్చే రోగులు కూడా ఈ ఆసుపత్రిలో చికిత్స పొందగలరు.దేశంలో ఆరోగ్యానికి సంబంధించి మా ప్రభుత్వం సమగ్ర దృక్పథంతో పనిచేస్తోందని ప్రధాని మోదీ అన్నారు. మా మొదటి దృష్టి వ్యాధి నివారణపై ఉంది. వ్యాధిని సక్రమంగా నిర్ధారించడంపై రెండో దృష్టి, ప్రజలకు ఉచితంగా, చౌకగా వైద్యం అందించడం, వారికి తక్కువ ధరకే మందులు అందజేయడం, వైద్యుల కొరతను అధిగమించడం, చిన్న పట్టణాల్లోనూ అత్యుత్తమ వైద్య సదుపాయాలు కల్పించడం నాల్గవ దృష్టి. దేశంలో ఐదవ దృష్టి ఆరోగ్య సేవల్లో సాంకేతికతను విస్తరించడం ముఖ్యమని అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం దేశంలోని పేదల జీవితాల్లో పెనుమార్పు తెస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఈ పథకం కింద దేశంలో దాదాపు నాలుగు కోట్ల మంది చికిత్స పొందారు. ఆయుష్మాన్ భారత్ పథకం లేకుంటే వీరిలో ఎక్కువ మంది ఆసుపత్రిలో చేరి ఉండేవారు కాదు. ఆయుష్మాన్ యోజన ద్వారా కోట్ల కుటుంబాలు దాదాపు రూ.1.25 లక్షల కోట్లు ఆదా చేశాయని అన్నారు. బీహార్ లోని దర్భంగాలో నిర్వహించిన సభలో ప్రధాని ప్రసంగించారు. దేశవ్యాప్తంగా ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా దర్భంగాలో ఎయిమ్స్‌కు ప్రధాని శంకుస్థాపన చేసి, రూ.12,100 కోట్ల విలువైన ప్రాజెక్టులను ఆవిష్కరించారు. బీహార్‌లో నీతీశ్ కుమార్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రధాని ఈ సందర్భంగా కొనియాడారు. ఆటవిక రాజ్యంగా ఉన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు కేవలం తప్పుడు వాగ్దానాలు మాత్రమే చేశాయని.. కానీ రాష్ట్రంలో నీతీశ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పరిస్థితి మెరుగుపడిందని పేర్కొన్నారు. ముందు ముందు రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# దేశంలో ఇక బుల్డోజర్ న్యాయం చెల్లదు

- జడ్జిలా వ్యవహరించే అధికారం లేదు
- ఇది రాజ్యాంగ ఉల్లంఘన కిందకే వస్తుంది
- నిందితులు అయినంత మాత్రాన ఇళ్లు కూల్చేస్తారా
- రాష్ట్రాల బుల్డోజర్ న్యాయంపై సుప్రీం ఆగ్రహం
- చర్యలు తీసుకునే అధికారులపై పెనాల్టీ
- ఆక్రమణదారులకు తీర్పు వర్తించదు
- సుప్రీం ధర్మాసనం కీలక తీర్పు...

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,నవంబర్13:** బుల్డోజర్ల న్యాయంపై సుప్రీంకోర్టు బుధవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఎగ్జిక్యూటివ్ అధికారులు న్యాయ పక్రియను తమ చేతుల్లోకి తీసుకోవడం సరికాదని సుప్రీంకోర్టు తెలిపింది. నిందితులను దోషిగా చిత్రీకరించలేమని, దాని ఆధారంగా వాళ్ల ప్రాపర్టీలను నాశనం చేయడం సరికాదని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. కేవలం నిందితులో లేక దోషులో అయినంతమాత్రానా, వాళ్ల ఇండ్లను కూల్చడం రాజ్యాంగవ్యతిరేకమే అవుతుందని సుప్రీంకోర్టు చెప్పింది. వివిధ నేరాల్లో నిందితులుగా ఉన్న వారి ఇండ్లను అక్రమంగా కూల్చుతున్నారని వేసిన పిటీషన్‌పై సుప్రీంకోర్టు న్యాయవిచారణ చేపట్టింది. జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసుల్లో తీర్పును ఇచ్చింది. నిందితుల ఇండ్లను కూల్చడం రాజ్యాంగ వ్యతిరేకం అని, అలాంటి చర్యలకు పాల్పడిన అధికారులపై పెనాల్టీ వేయాలని కోర్టు సూచించింది. నిందితులు, దోషులకు కొన్ని హక్కులు ఉంటాయని కోర్టు చెప్పింది. ఈ క్రమంలో బుల్డోజర్ల న్యాయంపై దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను జారీ చేసింది. రాత్రికి రాత్రే మహిళలు, చిన్నారులను వీధుల్లో చూడడం



సంతోషకరమైన అంశం కాదు అని కోర్టు వెల్లడించింది. ఇండ్లను, అక్రమ ప్రాపర్టీలను ధ్వంసం చేసే పక్రియను వీడియో తీయాలని సుప్రీంకోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. ప్రజాభూమిలో అక్రమ నిర్మాణం చేపడితే తమ ఆదేశాలు ఆ కేసుల్లో అమల్లోకి రావు అని కోర్టు తెలిపింది. వివిధ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల ఆస్తులను బుల్డోజర్లతో కూల్చివేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. అధికారులు ఒక వ్యక్తి దోషి అని తేల్చి చెప్పలేరని, జడ్జిలా వ్యవహరించి నిందితుల స్థిరాస్తులను కూల్చివేయడం తగదని స్పష్టం చేసింది. రాష్ట్రాలు, ఆయా ప్రభుత్వాల అధికారులు మితి మీరి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తే ధిక్కార చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ధర్మాసనం హెచ్చరించింది. కూల్చివేత పక్రియలో నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలితే, ఆ ఆస్తి పునరుద్ధరణకు సంబంధించిన పరిహారాన్ని అధికారుల జీతం నుంచి వసూలు చేయాలని కోర్టు స్పష్టం చేసింది.'కార్యనిర్వాహక అధికారి ఒక వ్యక్తిని దోషిగా ప్రకటించలేరు. ఆ అధికారి న్యాయమూర్తిగా మారి, నిందితుల ఆస్తులను కూల్చివేయాలని నిర్ణయం తీసుకోలేరు. ఏకపక్ష చర్యల నుంచి పౌర హక్కులకు రాజ్యాంగం రక్షణ కల్పిస్తుంది. ఒక సామాన్య పౌరుడి ఇంటి నిర్మాణంలో అతడి ఎన్నో ఏళ్ల శ్రమ, కలలు కలగలిసి ఉంటాయి. దానిలో వారి భవిష్యత్తు, భద్రత ఇమిడి ఉంటుంది. ఆ ఇంట్లో ఒక్కరే నిందితుడు అయినప్పుడు.. అందులో నివసించే మిగతా వ్యక్తులకు ఆశ్రయం లేకుండా ఎలా చేస్తారు..?అలాగే అక్రమకట్టడాల తొలగింపు కోసం ఇంటి యజమానికి 15 రోజుల గడువు ఇవ్వాలి. అంతేగాకుండా మూడు నెలల్లో మున్సిపల్ అధికారులు ఒక డిజిటల్ పోర్టల్‌ను సిద్ధం చేయాలి. ఇప్పటివరకు ఇచ్చిన షోకాజ్ నోటీసులు, అక్రమ నిర్మాణాలపై తుది ఉత్తర్వులకు సంబంధించిన వివరాలు అందులో పొందుపరచాలని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. అయితే, రహదారులు, ఫుట్‌పాత్‌ల మీద, రైలు మార్గాలు, జలాశయాలు, ప్రభుత్వ స్థలాల పరిధిలో నిర్మించిన అక్రమ కట్టడాలకు తమ ఆదేశాలు వర్తించవంటూ మినహాయింపు నిచ్చింది. కాగా ఈ విషయంపై సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ గతంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ చర్యల ద్వారా పౌరుల గొంతు నొక్కడం సరైనది కాదని.. చట్టబద్ధమైన పాలన జరుగుతున్న సమాజంలో బుల్డోజర్ న్యాయం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. ప్రజల నివాసాల రక్షణ, భద్రత వారి ప్రాథమిక హక్కుల కిందకు వస్తాయని.. వాటిని కూల్చివేసే అధికారం ప్రభుత్వాలకు ఉండదని ఆయన పేర్కొన్నారు. దీనికి అనుమతిచ్చిన అధికారులపైనా చర్యలు తీసుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా కొద్దికాలంగా 'బుల్డోజర్' చర్యలు హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. ఇది రాజకీయాల్లో కీలక అంశమైంది. బుల్డోజర్ న్యాయం పేరుతో పలు రాష్ట్రాలు ఈ అస్త్రాన్ని ప్రయోగి స్తున్నాయి. యూపీలో తొలుత మొదలైన ఈ ధోరణి.. ఇతర రాష్ట్రాలకూ పాకింది. దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో వివిధ రాష్ట్రాలు నిందితుల ఇళ్లు, ప్రైవేటు ఆస్తుల పైకి బుల్డోజర్లను పంపించడాన్ని ఇప్పటికే పలు మార్లు సుప్రీం కోర్టు తప్పుబట్టింది. నిందితుల ఆస్తులపైకి బుల్డోజర్లను పంపిం చడం సరికాదని స్పష్టం చేస్తూ, అక్రమంగా ఒక్క కట్టడాన్ని ధ్వం సం చేసినా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడినట్లేనని హెచ్చరించింది.

## వికారాబాద్ ఘటనపై ప్రభుత్వం సీరియస్

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్‌ఎస్సేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. దాడులతో రాష్ట్రాన్ని ఏం చేద్దామనుకుంటున్నారని ప్రశ్నించారు. కలెక్టర్‌పై దాడిని బీఆర్‌ఎస్ ఎందుకు ఖండించలేదని, పదేండ్లుగా సీఎంగా పనిచేసిన కేసీఆర్ దీనిపై మాట్లాడరేంటని భట్టి నిలదీశారు. రాష్ట్రంలో పరిశ్రమలు రావడం బీఆర్‌ఎస్‌కు ఇష్టం లేదని చెప్పారు. దాడి చేస్తే ఊరుకుంటామని అనుకుంటే మూర్ఖత్వమే అని అన్నారు. ఎవ్వరున్నా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. బీఆర్‌ఎస్ బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వ్యవహరించడం లేదని, అమాయకులైన ప్రజలను రెచ్చగొట్టి దాడి చేయించారని డిప్యూటీ సీఎం భట్టి ఆరోపించారు. భూమి కోల్పోతున్న రైతుల బాధ తమకు తెలుసని, భూమి కోల్పోయే వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇస్తున్నామని భట్టి చెప్పారు. పారిశ్రామిక అభివృద్ధితోనే రూరల్ ఏరియా అభివృద్ధి చెందుతుందని వివరించారు. పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటే భూసేకరణ కీలకమని ఆయన తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధి సాధిస్తే తప్ప ప్రపంచంతో పోటీ పడలేమని భట్టి స్పష్టం చేశారు. కొడంగల్‌లో పారిశ్రామిక అభివృద్ధికి ప్లాన్ చేస్తున్నామని, రూరల్ ఏరియాకు అభివృద్ధిని విస్తరింపజేస్తామని ఆయన వివరించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో తాము ప్రజల పక్షాన పోరాడామని, తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ తరహాలో వ్యవహరించలేదని బీఆర్‌ఎస్ తీరుపై భట్టి మండిపడ్డారు. ఉద్యమంలో కూడా అమాయకులను రెచ్చగొట్టా రని, మీ కోసం అమాయక ప్రజలు బలి కావాలా అని భట్టి విక్రమార్క ప్రశ్నించారు. దాడి ఘటనపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కొడంగల్ నియోజకవర్గంలో ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్, అధికారులపై దాడి చేయడం అమానుషమని, అధికారం కోల్పోవడంతో ఫ్రస్టేషన్ లో బీఆర్‌ఎస్ నేతలు ఇలాంటి దాడులను ప్రోత్సహిస్తున్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడి చేసిన వారిని ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. దాడి చేసిన వారితో పాటు దాడికి ప్రోత్సహించిన బీఆర్‌ఎస్ పార్టీ నాయకులను, పాల్గొన్న వారిని విడిచిపెట్టమని.. అందరిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కలెక్టర్, అధికారులపై దాడికి పాల్పడిన వారు కేటీఆర్‌తో ఫోన్‌లో టచ్‌లోనే ఉన్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు చేయవచ్చని సూచించిన మంత్రి.. కలెక్టర్, అధికారులపై దాడులకు పాల్పడడం సరైన పద్ధతి కాదని తప్పుబట్టారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి కొందరు రైస్ మిల్లర్ల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని.. రైతులను ఇబ్బందులు పెట్టేవారిపై చర్యలు తీసుకుంటామని.. రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని హెచ్చరిక చేశారు. వారం రోజులల్లోగా మొత్తం ధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాంతంలో ఇప్పుడిప్పుడే రైతులు వరి కోతలు ప్రారంభించారని.. రైస్ మిల్లర్లతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వికారాబాద్ ఘటన వెనుక ఉన్నవారిని గుర్తించి.. ఆ నిందితులను మీడియా ముందు ప్రవేశ పెడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రైతుల పేరుతో కొందరు పింక్ కలర్ ముసుగు వేసుకుని దౌర్జన్యానికి పాల్పడ్డారని మంత్రి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువచ్చేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఈ ఘటన వెనక ఎవరున్నారో బయటపెడతామని చెప్పారు. బుధవారం గాంధీభవన్‌లో నిర్వహించిన 'మంత్రులతో ముఖాముఖి' కార్యక్రమానికి హాజరైన మంత్రి.. భూములు, ఇళ్ల సమస్యలు, హౌసింగ్ బోర్డు ఇందిరమ్మ ఇళ్ల గురించి అధికంగా దరఖాస్తులు, ఫిర్యాదులు వచ్చినట్లు మీడియాకు తెలిపారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ఎంపిక చేస్తామని తెలిపారు. అర్హులైన ప్రతీ పేదవారికి ఇళ్లు ఇచ్చే కార్యక్రమం ప్రారంభించామన్నారు. 24 లక్షల ఇళ్లు పేదలకు ఇస్తామని ఎన్నికల సమయంలో మాట ఇచ్చామని.. ఇచ్చిన మాట ప్రకారం ఇండ్లు ఇస్తామని చెప్పారు. మొదటి విడతలో స్థలం ఉన్నవారికి నిర్మాణం కోసం డబ్బులు ఇస్తామని ఆయన చెప్పారు. గ్రామ సభలు నిర్వహించి లబ్దిదారుల ఎంపిక చేయనున్నట్లు మంత్రి తెలిపారు. దేశంలోనే రోల్ మోడల్‌గా కొత్త ఆర్వోఆర్ చట్టం తీసుకు వస్తామన్నారు. రూ.2 లక్షలకుపైగా ఉన్న రైతుల రుణమాఫీ చేయాల్సి ఉందని, డిసెంబర్ 9వ తేదీ లోపు పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

## కాళోజీకి సిఎం రేవంత్ నివాళి

- అసెంబ్లీలో నివాళి అర్పించిన విప్ నాయక్




**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్13:** కాళోజి నారాయణరావు వర్ధంతిని పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో కాళోజి నారాయణరావు చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కాళోజీని స్మరించుకున్నారు. ఇదిలావుంటే అసెంబ్లీలో కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంచందర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ తొలి పొద్దు కాళోజి నారాయణ రావు అన్నారు.తెలంగాణ వాడుక భాషలో రచనలు చేసి సాహిత్య రంగంలో విశేష కృషి చేశారన్నారు.తెలంగాణ భాషను,యాసను ఆదరించాలని చెప్పిన ఆయన కవితలు ఇప్పుడు మనకు ఆదర్శంగా మారాయన్నారు.పుట్టుక నీది,చావు నీది బ్రతుకంతా దేశానిదని చెప్పిన గొప్ప మహనీయుడు కాళోజి గారు అని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ తెలిపారు.

## కోల్‌కతాలో భారీ అగ్నిప్రమాదం

**తొలి అక్షరం/కోల్‌కతా, నవంబర్ 13 :** పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని సంధ్యా బజార్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఉన్నట్టుండి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దాంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు, ఫైర్ ఫైటర్స్ ఫైరింజన్‌ల సాయంతో మంటలను అర్పుతున్నారు. మంటలను ఆర్పేందుకు మొత్తం ఆరు ఫైరింజన్‌లను వినియోగిస్తున్నారు. సంధ్యాబజార్‌లో వరుసగా దుకాణ సముదాయాలు ఉంటాయని, ఒక దుకాణంలో చెలరేగిన మంటలు క్రమంగా పక్కనున్న దుకాణాలకు విస్తరించాయని స్థానిక అధికారులు తెలిపారు. ప్రమాదానికి విద్యుత్ షార్ట్ సర్క్యూటే కారణమై ఉంటుందని చెప్పారు.

# తొర్రూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా చిలుక (క్షిరాబ్ది ) ద్వాదశి వేడుకలు




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ):** తొర్రూర్ డివిజన్ కేంద్రం లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో చిలుక (క్షిరాబ్ది ) ద్వాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు ఆలయం లో ఉసిరి చెట్టు వద్ద సాలగ్రామం కు పూజ లు చేసి అర్చకులకు ఉసిరి దీప దానం చేశాను ఈ సందర్భంగా అర్చకులు ఆరుట్ల శ్రీకాంతా చార్యులు మాట్లాడుతూ ఆషా ఢ శుద్ధ ఏకాదశి రోజున పాలక డలిలో యోగనిద్రకు ఉపక్రమిం చిన శ్రీమహావిష్ణువు కార్తీక ఏకాదశి రోజునే మేల్కొంటా డని పురాణ కథనం. అలా యోగ నిద్ర నుంచి మేల్కొన్న శ్రీహరి ద్వాదశి రోజున లక్ష్మీదే విని పరిణయమాడరని చెప్పా రు.ఈ ద్వాదశి రోజున సాలగ్రా మం సాక్షత్తు శ్రీ మహావిష్ణువు స్వరూపం అని,మంత్రోచ్చారణ గా ఆవుపాలతో అభిషేకం చేసి అర్చకులకు పాద ప్రక్షాళన చేసి దానం ఇవ్వడం వలన విష్ణువు కృపను పొందుతారని అర్చకులు ఆరుట్ల శ్రీకాంతాచార్యులు చెప్పారు. తెల్లవారు ఝూము నుండి మధ్యాహ్నం వరకు వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# గుర్తూరు, అమ్మాపురం గ్రామాల్లో క్యాంపు నిర్వహించిన లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ):** తొర్రూర్ పట్టణ కేంద్రానికి చెందిన క్యాంపు చైర్మన్ లయన్ మున్నూరు కోటయ్య, ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ అధ్యక్షతన బుధవారం గుర్తూరు అమ్మాపురం గ్రామాలలో ఐ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ మాట్లాడుతూ ఈ స్క్రీనింగ్ క్యాంపులో 62 మంది వృద్ధులను పరీక్షించగా 16 మందికి కాటరాక్ట్ సర్జరీ అవసరమని తేలగా వీరిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఆస్పత్రికి తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి ఉచితంగా మందులు అద్దాలు ఇప్పించి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు.. అనంతరం తమ గ్రామాలకు వచ్చి ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ చేయిస్తున్నందుకు అమ్మాపురం, గుర్తూరు గ్రామాల ప్రజలు లయన్స్ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పి డీ జీ లయన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి తమ్మెర విశ్వేశ్వరరావు మరియు తమ్మెర వీరభద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

# 20రోజుల్లోనే ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

- రూ.56లక్షల నిధులతో అంతర్గత రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), నవంబర్13:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి 31వ డివిజన్ నందిహిల్స్ లో రూ.56లక్షల నిధులతో అంతర్గత రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలనీ సంబంధిత కాంట్రాక్టర్ నీ ఎమ్మెల్యే ఆదేశించారు.ఇటీవలే నందిహిల్స్ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే మాట ఇచ్చిన ప్రకారం కేవలం 20రోజుల్లోనే నిధులను కేటాయించడం పట్ల స్థానిక కాలనీ వాసులు ఎమ్మెల్యే కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మా రెడ్డి, కాలని అధ్యక్షులు రావుల శ్రీధర్,ప్రధాన కార్యదర్శి యాకుబ్ రెడ్డి,కాలని నాయకులు సుబ్బరాజు,జగన్ మోహన్ రెడ్డి,తిరుపతి రెడ్డి,జి.జగన్మోహన్ రెడ్డి, శ్రీనివాస్,దేవేందర్ రెడ్డి,మల్లయ్య,మోహన్ రావు, జనార్దన్ రెడ్డి,లక్ష్మా రెడ్డి,దుర్గా రావు,రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అధ్వర్యంలో ఘనంగా కాళోజీ నారాయణరావు వర్ధంతి వేడుకలు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్13:** ప్రాంతేతరుడు మోసం చేస్తే ప్రాంతం పొలిమేరదాటించి తరిమికొట్టు,ప్రాంతం వాడే మోసం చేస్తే పొలిమేరలోనే బొందపెట్టు కాళోజి నినాదమే మాది ఎమ్మెల్యే నాయిని అన్నారు.ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను ఎమ్మెల్యే నాయిని స్మరించుకున్నారు.నవంబర్ 13 వ తేదీ కాళోజి నారాయణ రావు వర్ధంతి సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్)లో కాళోజీ చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహోన్నతమైన కాళోజి తెలంగాణ అస్తిత్వాన్ని, సాహిత్య సాంస్కృతిక గరిమను ప్రపంచానికి చాటేందుకు కవిగా తన కలాన్ని గళాన్ని మొత్తంగా తన జీవితాన్ని తెలంగాణ కోసం అర్పించిన కాళోజీ కృషి చిరస్మరణీయమని కొనియాడారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఈ నెల 19వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కాళోజీ నారాయణరావు కళాక్షేత్రాన్ని ప్రారంభించుకుంటున్నామని గుర్తు చేశారు.నక్కలగుట్ట ప్రధాన రహదారిలో ఉన్న కాళోజి నారాయణరావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి క్రీడలలో ప్రతిభ కనబరుస్తున్న కాజీపేట మైనార్టీ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ):** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలో ఎస్కే మహిముద్ గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానోపాధ్యాయురాలు పెరుండ్ల శిరీష విద్యార్థికి అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ప్రతిభ కనబర్చడానికి ఎప్పటికప్పుడు వారిని తీర్చిదిద్దిన కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కాంబోజు రమేష్ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తొర్రుర్ జర్నలిస్టు దూలం శ్రీనుని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ):** తొర్రూర్ జర్నలిస్ట్ దూలం శ్రీనునీ ఇటీవలే రోడ్ ప్రమాదంలో గాయపడి హన్మకొండ లో ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని బుధవారం హాస్పిటల్ కి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి ని వైద్యులను అడిగి తెలుసుకొని వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులని కోరిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావుం

# రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత కేసు నమోదు: తాసిల్దార్ నాగరాజు



**తొలి అక్షరం/నరసింహుల పేట నవంబర్ 12:** ఎలాంటి అనుమతులు లేకుండా మండలంలోని కౌసల్యాదేవిపల్లి గ్రామ శివారులోని వాగులో అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను అధికారులు పట్టుకున్నారు. తహసీల్దార్ చప్పిడి నాగరాజు ఆదేశాల మేరకు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు మండల గిర్దావరీ అఖిల్ బుధవారం విలేకరుల సమాజంలోతెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మండల కేంద్రంలో ఆకేరు వాగులో కౌసల్యదేపల్లి. జయపురం. కుమ్ములవంచ. రామన్నగూడెం. పకీర తండా. వాగులలో అక్రమ ఇసుక అనుమతులు లేకుండా తరలిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని తాసిల్దార్ హెచ్చరించారు

# హెూంగార్డుల సమస్యలపై హెూంగార్డుల ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వం తీపి కబురు అందించాలంటూ వినతి




**తొలి అక్షరం/మహబూబాబాద్, నవంబర్ 13:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డి మరియు ప్రభుత్వ విప్ రాంచందర్ నాయక్ కు మరియు హైదరాబాద్ సిటీ హెూంగార్డ్స్ కామాండెంట్ కిషన్ రావును తెలంగాణ రాష్టంలో అన్ని జిల్లాల్లో పనిచేస్తున్న హెూంగార్డ్ ల సమస్యలు పరిష్కరించాలని డిసెంబర్ 06 వ తారీఖున హెూంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించి హెూంగార్డ్ ల సంక్షేమం గురించి రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి వర్యుల ద్వారా తీపి కబురు అందించాలని మా యొక్క సంక్షేమ నికి కృషి చేసి మా జీవితాలలో వెలుగు నింపాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెూంగార్డ్ అధ్యక్షులు అశోక్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జంపయ్య మహబూబాబాద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ యాకయ్య మహబూబాబాద్ జిల్లా కోశాధికారి ఎల్లగౌడ్ పాల్గొనడం జరిగింది.

# వరిపంటలను పరిశీలించిన ఏవో వినయ్ కుమార్




**తొలి అక్షరం/నరసింహుల పేట నవంబర్ 13:** రైతుల నుండి ఎటువంటి బేరుకులు విత్తనాల పై ఇప్పటి వరకు ఎటువంటి పిర్యాదు అందలేదు. పలు దిన పత్రికలో వార్త వచ్చిన పిదాప సంబంధిత రైతులతో వరి పంట పొలాలను పరిశీలించడం జరిగింది. పని మండల వ్యవసాయ శాఖ ఏవో వినయ్ కుమార్ బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని రామన్నగూడెం గ్రామంలో సంబంధిత రైతుల పొలాలను పరిశీలించడం జరిగింది. దానిలో భాగంగా కొండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి రెండు ఎకరాలను గాను జై శ్రీ రామ్ రకం 2 బాగ్స్ మరియు గొడిశాల పుల్లయ్య రెండు ఎకరాలకు 2 బాగ్స్ (ఒక్కటి 10 kgs)లు వేయడం జరిగింది. ఎటువంటి సంఘటనలు వచ్చిన వెంటనే సంబంధిత విత్తన ప్యాకెట్స్, విత్తన బిల్లు తో వ్యవసాయ శాఖ ను సంప్రదించాలని అవగాహనా కల్పించాము. ఇది వరి పంట దిగుబడి చేతికి వచ్చే సమయం కావడం తో బేరుకులు గుర్తించడం సమస్యగా ఉంది. కాబట్టి వారి నుండి పిర్యాదు అందిన వెంటనే పంట నాణ్యత ను క్షేత్రస్థాయిలో విచారణ కొరకు ఉన్నాతధికారులకు పిర్యాదు సమర్పిస్తారని తెలుపుతున్నాను. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి యం. విష్ణు మరియు భాధిత రైతులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు




**తొలి అక్షరం/పెద్దవంగర అక్టోబర్ 13:** మండలంలోని గంట్లకుంట్ల గ్రామ శివారు అమర్ సింగ్ తండా చెందిన జాటోతు వెంకన్న(54), జాటోతు శాంతమ్మ (72) వడ్డెకొతపెల్లి శివారు బ్రిడ్జి దగ్గర కారు వెనక నుండి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందగ నేడు వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు వారికీ బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలను ఎల్లప్పుడూ అండదండలు ఉంటాయన్నారు వారి కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలన్నారు ఈ కార్యక్రమం లొ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య. ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలు సర్వేకు సహకరించాలి: ఎంఈఓ రత్నమాల




**తొలి అక్షరం/నెక్కొండ, నవంబర్ 13:** వరంగల్ జిల్లాలోని నెక్కొండలోని ప్రతి గ్రామంలో ఈ నెల 9 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక , ఆర్థిక,విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన వివరాలు నమోదు చేయడానికి వచ్చిన అధికారులకు ప్రజలు అందుబాటులో ఉండి వారికి సరైన సమాచారం ఇచ్చి సహకరించాలని, మండల విద్యాశాఖాది కారి మరియు పత్తిపాక, గుండ్రపల్లి గ్రామ సూపర్వైజర్ వి. రత్నమాల ప్రజలను కోరారు. ప్రజల ఆర్థిక స్థితి గతులు మెరుగు పరచడానికి, వారికి విద్యా, వైద్య మరియు ఇతర సౌకర్యాలు కల్పించడానికి వివిధ ప్రజాకార్షక పథకాలు రూపకల్పనకు ఈ సర్వే నివేదిక ఎంతో ఉపయోగకరమని తెలిపారు. పత్తిపాక, గుండ్రపల్లి గ్రామాల్లో పర్యటించి సర్వే జరుగుతున్న తీరు పరిశీలించి ఎన్యూమరేటర్ లకు సూచనలు ఇచ్చారు. ఎన్యూమరేటర్ లు శ్రీధర్ రెడ్డి, యుగంధర్, టి. ప్రసాద్ లు,గమానియల్, చిరంజీవి,కారోబార్ వెంకన్న పాల్గొన్నారు.

# ప్రజలు మెచ్చిన డాక్టర్ సాబ్‌కి జన్మదిన శుభాకాంక్షలు



**తొలిఅక్షరం/నెక్కొండ,నవంబర్ 13:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామ ముద్దుబిడ్డ ఆత్మీయ ఆత్మ బంధువు, నేటి కాలపు ప్రముఖ ఆదర్శ వైద్యులు.అనుక్షణం నెక్కొండ మండల పరిసర ప్రాంతాల ప్రజలకు తమ విలువైన సేవలు అందిస్తున్న అలుపెరుగని నిస్వార్ధ ప్రజా సేవకుడు, పేదల ఆరోగ్యం మరియు సంక్షేమం కోసం శ్రమించే కలియుగ ఆదర్శ వైద్యుడుకరోన కష్ట కాలంలో ఎందరో పేదలకి, ప్రజా సేవకులకి తమ సొంత ఖర్చులతో ఉచితంగా చికిత్స చేసిన మనుషుల్లో మహనీయుడు, కనిపించే కరుణామయుడు.డాక్టర్. గంట వెంకటరమణ రెడ్డి సార్ కి హృదయ పూర్వక జన్మదిన శు భాకాంక్షలు.తెలియజేసిన మాలోతు వెంకన్న నాయక్ జాదవ్, మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్ లు ఆయురారోగ్యాలతో ఉండాలని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో ఘనంగా జరుపు కోవాలని మనసారా ఆ భగవంతుడను కోరుకోవడం జరిగింది.



# సిపిఎం మండల కార్యదర్శి "ఇసంపల్లి సైదులు"



**తొలి అక్షరం/నెల్లికుదురు,నవంబర్ 13:** నెల్లికుదురు సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా ఇసంపేల్లి సైదులు ఏకగ్రీవంగా ఎన్నికై న్నారు.నెల్లికుదురు మండలం మునిగలవీడు గ్రామానికి చెందిన సైదులు ఇటీవల జరిగిన జిల్లా ఏడవ మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ప్రకటించడం జరిగింది,సైదులు 1993 నుండి సిపిఎం పార్టీలో పనిచేస్తూ గత మూడు పర్యాయాలుగా మండల కార్యదర్శిగా ఎన్నికైనారు. ప్రజా ఉద్యమాలు,కార్మిక కర్షకుల సమస్యల సాధనకు ఎంతగానో కృషిచేస్తూ నిరంతర సాధనతో మండల ప్రజల సమస్యలను స్పందిస్తూ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో సైదులు కృషి ఎంతగానో ఉంది.సైదులు తో పాటుమండల కమిటీ సభ్యులుగా పెరుమాండ్ల తిలక్ బాబు, బాబుగౌడు తోట నరసయ్య, బాణాల యాకయ్య ,నల్లమాస ఏకాంతం,రామరాజు సమ్మయ్య,కె ఉప్పలయ్య ,తొట యాకయ్య, ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతర పోరాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు తన పై నమ్మకం ఉంచి మండల కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ కు జిల్లా నాయకులకు కార్యకర్తకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సిలిండర్లపై ప్రాథమిక భద్రతా తనిఖీ కార్యక్రమం





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్ 13:** భారత ప్రభుత్వం గత ఏప్రిల్ నుండి గ్యాస్ ఏజన్సీ డెలివరీ సిబ్బంది ద్వారా బేసిక్ సేఫ్టీ చెక్స్ (ప్రాథమిక భద్రతా తనిఖీ) కార్యక్రమం ఉచితంగా నిర్వహిస్తుందని ఎనమిది అంశాలతో కూడిన ప్రశావళి ద్వారా ఈ కార్యక్రమం కొనసాగుతుందని మదన్ మోహన్ కోరారు.ఇందులో భాగాంగా 190 రూపాయల విలువగల సురక్ష రబ్బరు ట్యూబు 140రూపాయలకు అందిస్తామని తెలిపారు.గతంలో ఇదే కార్యక్రమానకి 238 కస్టమర్ అందించాల్సిన స్థితిలో వుండే వారని,ఉచితంగా నిర్వహిస్తున్న కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.ప్రతి విద్యార్థి ముప్పై మందికి తక్కువగా కాకుండా పునశ్చరణలో గ్యాస్ వాడకంపై అందించిన సమాచారం యివ్వాలని కోరారు.విశ్రాంతి ప్రధానాచార్యలు సియచ్.గోపాల్ రెడ్డి మాట్లాడుతూ...హుజురాబాద్ అంబుజా గ్యాస్ యాజమాన్యం తమ కస్టమర్లు వంటగ్యాస్ ప్రమాదాల బారిన పడకుండా అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టారని అందులో భాగస్వామ్యం కావడం ఆనందంగా వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన లావణ్య,రజిత,అతిథులు రంగారావు మేనేజర్ దేవేందర్ రెడ్డి,సిబ్బంది భరత్,సురేష్, ధామోధర్,అయ్యప్ప సాగర్,అన్వేష్,శరత్,భరత్ రెడ్డి, సరిత, ప్రభు,తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**తొలి అక్షరం/హనుమకొండ , నవంబర్ 13:** దేవూనూరు, నారాయణగిరి, ముప్పారం, ఎర్రబెల్లి గ్రామాల రైతులకు చెందినటువంటి పట్టా భూములను ఫారెస్ట్ అధికారులు అటవీ భూములుగా పరిగణిస్తూ రైతులను పంట పొలాల్లోకి అనుమతించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, గ్రామాల రైతులు ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకువచ్చారు. రైతుల సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం హనుమకొండ IDOC సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టాలు ఉండి రిజర్వ్ ఫారెస్ట్ కానీ పట్టా భూములను వెంటనే రైతులు దున్నుకోవడానికి అనుమతి ఇవ్వాలని అన్నారు. వెంటనే సర్వే నిర్వహించి రైతులు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. పట్టాదారుల భూములను ఫారెస్ట్ అధికారుల రిజర్వ్ ఫారెస్ట్ కింద ఉందని సాగును అడ్డుకోవడంతో పాటు రైతులను ఇబ్బందులు గురి చేయకుండా చూడాలని అన్నారు. అటవీ శాఖ వారు రైతుల భూమిని అనధికారికంగా ఆక్రమించడం వల్ల జీవనోపాధి కోల్పోవడం, వారి పూర్వీకుల భూములను కోల్పోయి చాలా కష్టాలు పడుతున్నారని వెల్లడించారు. ఈ భూములు అటవీ శాఖ పరిధిలో నోటిఫై చేశామని తప్పుగా పేర్కొంటూ అటవీ అధికారులు వారి వ్యవసాయ కార్య కలాపాలను అడ్డు కుంటున్నారు. భారతీయ అటవీ చట్టం, 1927లోని సెక్షన్ 4 ప్రకారం భూములు నోటిఫై చేయబడలేదని నిర్ధారించే అధికారిక రికార్డుల ద్వారా ఈ ధృవీకరణ విరుద్ధంగా ఉందన్నారు. పట్టేదార్ల సరైన సాగు మరియు స్వాధీనానికి అన్యాయంగా అడ్డుతగులుతూ, అనవసర ఇబ్బందులు మరియు బెదిరింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. వెంటనే సర్వే అధికారులను నియమించి రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.హనుమకొండ జిల్లా అటవీ అధికారి లావణ్య , జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ సమస్యల సాధనకు నిరంతర కృషి..!!

- నూతనంగా ఎన్నికైన టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా సంగ శ్రీనివాస్..
- ఆడిట్ కమిటీ జిల్లా కన్వీనర్‌గా కొత్త వెంకటేశ్వర్లు పునరుద్ఘాటన..





**తొలి అక్షరం/నెల్లికుదురు,నవంబర్ 13:** ఉపాధ్యాయుల సమస్యల సాధన కొరకు నిరంతర కృషి చేయడం జరుగుతుందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సంగ శ్రీనివాస్ , ఆడిట్ కమిటీ కన్వీనర్ కొత్త వెంకటేశ్వర్లు పునరుద్ఘటించారు. ఇటీవల నూతనంగా జిల్లా కమిటీకి ఎన్నికైన సందర్భంగా నెల్లికుదురు మండలంలో పనిచేస్తున్న జిల్లా కార్యదర్శి సంగ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తామని, 317 జీవో ద్వారా ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరిస్తామని, పెండింగ్ లో ఉన్న ఐదు డి ఏ లను చెల్లిస్తామని ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ,నేటి వరకు ఉపాధ్యాయ ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఐదు డీఏలలో ఒక డిఏను మాత్రమే ప్రకటించి ఉద్యోగ ఉపాధ్యాయులను మభ్యపెట్టిందని ఆవేదన వ్యక్తం చేస్తూ ,ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటుతో వివిధ పాఠశాలల ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేస్తామని ఆర్భాటం చేస్తున్న ప్రభుత్వం అన్ని పాఠశాలలను ఒకే ప్రాంగణంలో కాకుండా, కుల ,మతాలకు అతీతంగా విద్యార్థులందరూ ఒకే గొడుగు కింద విద్యాభ్యాసం చేసేలా ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు చేయాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నందున వారి సమస్యలను సానుకూలంగా స్పందించి వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ముదిరాజ్ సంఘ వార్షికోత్సవం, అమ్మవారి కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు











**తొలి అక్షరం/హనుమకొండ , నవంబర్ 13:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ హసన్పర్తి నందు ముదిరాజు కులస్తుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి వార్షికోత్సవం, అమ్మవారి కళ్యాణం సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేయగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుని స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో ప్రవేశించి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి కళ్యాణ మహోత్సవం పాల్గొన్నారు. అనంతరం ముదిరాజు కులస్తుల పెద్దలు ఎమ్మెల్యేని అందజేసి శాలువాలతో సత్కరించడం జరిగింది. 66వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు జోరుక,పూల, స్వాతి నాయకులు గొర్రె కిరణ్, శశి, రాజు తో పాటు హసన్ పర్తి మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కందికొండ జాతర ఏర్పాట్లుపై ఆరోగ్య కేంద్రంలో సమీక్ష !!

- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మురళీధర్



**తొలి అక్షరం/కురవి, నవంబర్.13:** కందికొండ జాతరలో ప్రధమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా చూడాలని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్ తెలిపారు. కార్తీక పౌర్ణమి రోజు జరగబోయే కందికొండ జాతరకు ముందస్తు ఏర్పాట్లపై బుధవారం కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమీక్ష నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ ప్రథమ చికిత్స కేంద్రంలో ఉదయం నుండి సాయంత్రం వరకు అనగా జాతర ముగిసే వరకు వైద్యపరమైన సేవలు అందించాలని, అత్యవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాలుగు క్యాంపులను ఏర్పాటు చేసినట్లు, అందులో వైద్యాధికారులను మరియు పారామెడికల్ సిబ్బందికి డ్యూటీలు వేసినట్లు ఆయన తెలిపారు. తదుపరి అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు పైన కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమీక్ష నిర్వహించి, టార్గెట్లను పూర్తి చేయుటలో ఎవరైతే వెనుకబడి ఉన్నారో అటువంటి సిబ్బందిపై చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని హెచ్చరించారు.అంతకుముందు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రమీల, స్థానిక వైద్యాధికారి డాక్టర్ విరాజితతో కలిసి కందికొండ పరిసర ప్రాంతాలను పరిశీలించారు.ఇట్టి సమీక్ష కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రమీల, కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ విరాజిత, జిల్లా ఉపమాస్ మీడియా అధికారి ప్రసాద్, సి హెచ్ ఓ శ్రీహరి, సబ్ యూనిట్ అధికారి ఒబిలిశెట్టి రామకృష్ణ , పల్లె దవాఖాన వైద్యాధికారులు, కురవి ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖని కలిసిన ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(తొర్రూర్ ప్రతినిధి)సాంబ, నవంబర్13:** పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి బుధవారం అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ని రామ్ నగర్ లోని వారి నివాసంలో కలిశారు.నవంబర్ 15న కార్తీక పౌర్ణమి పండుగను పురస్కరించుకుని పాలకుర్తి సోమేశ్వరాలయంలో దక్షిణ భారతదేశంలోని మూడవ అఖండ జ్యోతి, కార్తీక దీపోత్సవ వేడుకలకు రావాలని మంత్రి సురేఖను కోరారు.అనంతరం పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాల పై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మంత్రి సురేఖతో చర్చించారు.

# ఖని నుండి అరుణాచలం బయలుదేరిన ఆర్టీసీ బస్..

**తొలి అక్షరం/గోదావరిఖని: నవంబర్13:** కార్తీక పౌర్ణమి సందర్భంగా గోదావరిఖని నుండి అరుణాచలం వెళ్ళు భక్తుల సౌకర్యార్థం బుధవారం డిపో మేనేజర్ ఎం నాగభూషణం బస్‌ను ప్రారంభించారు. రేపు కాణిపాకం, వెల్లూరు కు చేరుకొని గోల్డెన్ టెంపుల్ లోని లక్ష్మీమాత దర్శనానంతరం అరుణాచలం కు చేరుకొని గిరిప్రదక్షిణ, స్వామి దర్శనం అనంతరం 15న గోదావరిఖని కి బయలు దేరి 16న జోగులాంబ గద్వాల అమ్మవారి దర్శనం అనంతరం గోదావరిఖని చేరుకుంటుందని డిపో మేనేజర్ నాగభూషణం తెలిపారు. దర్శనానికి వెళ్తున్న భక్తులు, ప్రయాణికులకు డిపో మేనేజర్ పండ్లు, పులిహోర ప్యాకెట్లను అందజేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఒక (కోఆర్డినేటర్) గైడును కూడా పంపిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కే గీతాకృష్ణ అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్, ఎం సంధ్యారాణి అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ పాల్గొన్నారు.

# బేగంపేటలో కలకలం సృష్టించిన నకిలీ పాస్ పుస్తకాల ఘటన

## బిపిఎంను విచారణ చేస్తున్నా పోలీసులు



**తొలి అక్షరం/రామగిరి:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని తపాలా శాఖలో జరిగిన నకిలీ పాసుపుస్తకాల వ్యవహారంపై పోలీసులు విచారణ చేపట్టారు. బేగంపేట గ్రామ బిపిఎంగా పనిచేసిన మెండ హేమ 54 మంది ఖాతాదారులకు చెందిన 34 లక్షల 87 వేల 22 రూపాయలు కాజేసిందని పోస్టల్ ఇన్స్ పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి మంగళవారం రాత్రి రామగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు. కేసు నమోదు చేసిన పోలీసులు బుధవారం విచారణ చేపట్టారు. బాధితులు ఇంకా ఎవరైనా ఉంటే ముం దుకు రావాలని నకిలీ పాసు పుస్తకాలతో పాటుగా గల్లంతైన నగదుపై లోతైన విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేస్తామని మంథని సీఐ బొల్లంపల్లి రాజు గౌడ్ తెలిపారు. సిఐ వెంట రామగిరి ఎస్సై పెట్టం చంద్రకుమార్ ఉన్నారు.

# ఘనంగా కాలోజి నారాయణ రావు వర్ధంతి వేడుకలు

**తొలి అక్షరం/చిట్యాల, నవంబర్ 13:** చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల కళాశాలలో కాళోజి నారాయణరావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు వర్ధంతి వేడుకలు పురస్కరించుకొని పాఠశాల, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్,నీలం రవీందర్ విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిదిలి అంటూ ఓ సంచలన్ని సృష్టించడానికి నిరంతరం సంచరిస్తూ తన గుండెను స్పందింప చేస్తూ నా గొడవతో దడ పుట్టిస్తూ తెలంగాణను పీడించే చెడును చేదిస్తూ మనసు పొరలను మీటు తో ఓ ఉద్యమ స్ఫూర్తి దాతగా హక్కుల కార్యకర్తగా అన్నపు రాశులు ఒకచోట ఆకలి చావులు ఒకచోట అని బడుగు బలహీన వర్గాల బాధలను విముక్తి చేయడానికి తమ కళన్ని ఎక్కుపెట్టిన మహనీయుడు బడి పలుకుల భాష కాదు పలుకుబడుల భాష కావాలి అని భాష పై తమ అభిమతాన్ని పేర్కొన్న మహాను భావుడు అని కొనియాడారు తదనంతరం తమ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ధనలక్ష్మి, ఆయేషా, సమీరా, శివ వీర ప్రసాద్, ఎండి కలీం పాషా, శ్రీకాంత్, రామస్వామి, భాస్కర్,రాజేంద్రప్రసాద్,సాగర్విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# జర్నలిస్ట్ యూనియన్లు రౌడీ షీటర్‌లకు అడ్డలుగా మారుతున్నాయా?

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్13:** గత కొన్ని రోజులుగా నకిలీ విలేకర్లు అని సామాజిక మాధ్యమాల్లో వార్తలు వస్తున్నాయి.అసలు నకిలీ అంటే ఏమిటో ఆ పదం అన్నవారికైనా తెలుసా? ఒక విలేకరిగా ఆ పదం అనాలన్న నాకు ఇష్టం లేదు కానీ జిల్లాల్లో కొన్ని యూనియన్లు రాష్ట్ర స్థాయిలో తమ ప్రాబల్యాన్ని చూపించుకోవడానికి కొంతమంది అక్రమార్కులకు కనీస విద్యార్హత లేనివారికి రౌడీ షీటర్లకు ఫోక్సో వంటి కేసుల్లో ఉన్న వారికి కూడా అక్రిడిటేషన్ కార్డులు అందిస్తూ వారిని విలేఖరులుగా రంగులు పులుముతున్నాయి.అసలు ఈ కార్డులు ఉన్న వారంతా విలేఖరి కోవకు చెందినవారేనా మహబూబాబాద్ జిల్లాలో తాజాగా రెండు మూడు రోజుల క్రితం జిల్లాలో నకిలీ జర్నలిస్టు అని కొంతమంది విలేకరులు బాహాటంగా ఎస్పీ ముందుకు వచ్చారు.అసలు ఇలా ముందుకు వచ్చిన వాళ్ళలో కనీసం ఒక్కరైనా ఏదైనా ప్రజా సమస్య పట్ల వివరంగా వ్రాయగలరా అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.కనీస పరిజ్ఞానం లేని వారికి అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేసి,అక్రెడిటేషన్ జర్నలిస్ట్ అనే పేరుతో వారు ఏది పడితే అది చేసేస్తూన్నారని ప్రజలు గుసగుసలాడు కుంటున్నారు. అదే విషయమై ఒక యూనియన్ నాయకుడిని యూనియన్ సభ్యుడే ఒకరడుగగా ఆ యూనియన్ నాయకుడు ఇచ్చిన వివరణ చూస్తే కళ్ళు బయల్లు కమ్ముతాయి అదేంటంటే "దొంగను వాల్మీకి చేసిన రామాయణం పుట్టిన దేశంలో పుట్టాం వీడు కూడా ఏదో ఒకటి చేసుకొని కార్డు ఇస్తే మనకు పోయేదేముంది" మనల్ని ఇబ్బంది పెట్టట్లేదు కదా అని అందరూ ముందు నవ్వుకుంటూ సమాధానం ఇచ్చాడు. యూనియన్ నాయకుడిని అనే చెప్పుకొనే ప్రబుద్ధుడు.ఇక జిల్లాలో వెయ్యి మందికి పైగా విలేఖరులు ఉన్నారట ఆ యూనియన్ నాయకుడిని ఆ వెయ్యిమంది పైగా ఉన్న విలేఖర్లు ఏ ఏ పేపర్లలో లేదా ఏ ఏ మీడియా సంస్థలలో చేస్తున్నారో చెప్పలేదు.జిల్లాలో అధికారికంగా 392 అక్రెడిటేషన్ కార్డులు మంజూరు అయ్యాయి.మరి మిగతా 608 మందికి పైగా ఉన్నవారి సంగతి ఏంటో చెప్పలేదు మరి ఇలా కార్డులు లేని 608 పైగా ఉన్నవారు నకిలిలా? అసలు నకిలీ అంటే ఏమిటి సాధారణ పద్ధతుల్లో వివరణ చూద్దాం.! ఉదాహరణకి ఒక బంగారం షాపులోకి ఒక నకిలీ ఆభరణం తీసుకువెళ్ళి దాని డిజైన్ మార్చమని ఇస్తే ఆ యజమాని ఏం చేస్తాడు. ముందు అది బంగరమా నకిలీనా అని వారి వారి పద్ధతుల్లో పరిశీలించి చెప్పేస్తారు అది ఒరిజినల్ లాగా ఉన్న నకిలీ విలేఖరి నకిలినా లేదా ఎలా పరిశీలిస్తారు.నకిలీ అంటేనే ఒరిజినల్ లాగ కనపడేది కానీ అది కాదు అని ఈ రంగంలో అది ఎలా పరిశీలించాలి అంటే ఇప్పుడున్న పరిస్థితుల్లో అది కొంచెం కష్టమనే చెప్పవచ్చు. ఎందుకు అంటే అక్రెడిటేషన్ లిస్ట్ చూపించే కొన్ని యాజమాన్యాలకు కొంతమంది అక్రమార్కులు తమ స్వలాభం కోసం వారిని తమ ప్రతినిధిగా నియమించి వారికి కార్డులు మంజూరు చేపిస్తున్నారు.వారు అక్రెడిటేషన్ కార్డుల సమయంలో కొంత నగదును సంస్థ యజమాన్యానికి చెల్లించి సంస్థను భ్రష్టు పట్టించడమే కాకుండా అక్రమార్కులకు రౌడీషీటర్లకు దొంగదారిలో కార్డులు మంజూరు చేపించి ప్రభుత్వ ఉన్నతాధికారుల వద్ద ఇలా దొంగదారిలో వచ్చిన వారికి మర్యాదలు చేపిస్తున్నారు.ఆ యూనియన్ నాయకులు. ఇదొక్కటే కాదు తమను ఎవరైనా ప్రశ్నిస్తే వారిని చిత్రహింసలు పెట్టి సదరు విలేఖరులు పనిచేసే యాజమాన్యాలకు ఫోన్ లు చేసి జర్నలిస్ట్ యూనియన్ నాయకులమని సదరు విలేఖరి తప్పుగా ప్రవర్తిస్తున్నాడని తప్పుడు ఆరోపణలు చేస్తూ తమ పబ్బం గడుపుకుంటున్నారు సంఘ నాయకులు అని చెప్పుకుని పబ్బం గడుపుకునే చిల్లర ఈ నాయకులు.

### నకిలీ జర్నలిస్ట్‌లంటే ఎవరు?:

నకిలీ అంటే అచ్చం ఒరిజినల్ లాగా కనపడేది కానీ కాదు అని చెప్పుకున్నట్లె నామమాత్రంగా ప్రభుత్వ ప్రయోజనాల కోసం కార్డులు పొందటం తప్ప ఏ సంస్థలో పని చేయకపోవడం లేదా దొంగ కార్డులు సృష్టించుకోవడం లాంటివారు నకిలీ అనే పదం కోవలోకి వస్తారు.

### వీరిని ఎలా అరికట్టాలి...
### సీనియర్ పాత్రికేయుల మాటల్లో

నకిలీ జర్నలిస్టులను అరికట్టాలి అంటే సంస్థతో గాని ఒక యూనియన్ తో గాని సంబంధం లేని అక్రెడిటేషన్ కార్డుల కమిటీ ద్వారానే సాధ్యం.విలేఖరి రాసేటటువంటి సమస్యలపై జిల్లా



సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ప్రత్యేక వీక్షణతో పాటు పాఠకుల అభిప్రాయాలు తదుపరి కమిటీ చైర్మన్ గా ఉండే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకే మాత్రమే కార్డుల మంజూరు ఉండే విధంగా చేస్తే నిజమైన వర్కింగ్ జర్నలిస్ట్ లు వెలుగులోకి వస్తారు అనేది కొంతమంది సీనియర్ జర్నలిస్టుల అభిప్రాయం. రోజువారీ జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి పంపే సమాచారం మాత్రమే కాకుండా తమ ప్రత్యేక విశ్లేషణలు చూపించగల,అలాగే ప్రజల సమస్యల పట్ల వార్తలు రాయగల వారిని గుర్తించడం అనేది జిల్లా యూనియన్ నాయకులం అని సంకలు గుద్దుకునే వారు చేయలేని పని.కాబట్టి అక్రెడిటేషన్ కార్డుల కమిటీ కొరకు ఏ ఒక్క యూనియన్ కి సంబంధం లేని కమిటీనీ తెరపైకి తీసుకురావాలని జిల్లాలోని సీనియర్ జర్నలిస్టులు కోరుకుంటున్నారు. ఈ పద్ధతిని అనుసరిస్తే నకిలీ జర్నలిస్ట్ అనే పదంను రూపుమాపవచ్చు అంటున్నారు పలువురు జిల్లా సీనియర్ పాత్రికేయులు.

– కథనం (జర్నలిస్ట్ జంగిలి మధు యాదవ్)

# వర్దనపేట నూతన మార్కెట్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక










**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(తొర్రూర్ ప్రతినిధి)సాంబ, నవంబర్13:** వర్దనపేట మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవా మహెూత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొని,మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన నరకుడు వెంకటయ్య,వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించి, శుభాకాంక్షలు తెలిపిన వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు, పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు హనుమాండ్ల యశశ్విని ఝాన్సీ రేడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ,రాష్ట్ర ఎస్టీ ఏస్సీ సేల్ చైర్మన్ ప్రితం కుమార్, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావులు.ఈ సందర్భంగా పాలకుర్తి ఎంమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డీ మాట్లాడుతూ....పార్టీలో కష్ట పడేవారికి తగిన గుర్తిపు ఉంటుంది అని అన్నారు.నూతనంగా నియమితులైన సభ్యులందరికి శుభాకాంక్షలు తెలిపారు.ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.రైతులతో సమన్వయంతో ముందుకు సాగి వారి సమస్యలు పరిష్కరించి,రైతుల ఆర్ధిక అభివృద్ధికి పాటుపడలని తెలిపారు,మార్కెట్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించి,దళారుల వ్యవస్థ లేకుండా చేయాలనీ అనీ,రైతును రాజుగా మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు అని అన్నారు.చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుబంధువ సర్కార్ గా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలిచింది,ఇల్లంద వ్యవసాయ కమిటీని ఆదర్శవంతమైనదిగా తీర్చిదిద్దానన్నారు.బీఆర్ఎస్ విధ్వస పాలనా నుండి రాష్ట్రం ఇప్పుడుప్పుడే వికాసం వైపు పయనిస్తుధని తెలిపారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యేలతో పాటు నియోజకవర్గ నాయకులు, బ్లాక్, మండల పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, రైతులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసీ చైర్మన్‌కు శుభాకాంక్షలు వెల్లువ



**తొలి అక్షరం/కోరుట్ల నవంబర్ 13:** మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామితులైన కోన గోవర్ధన్ కు శుభాకాంక్షలు వె ల్లువ సాగింది మెట్ పల్లి పట్ట ణం లోని కల్వకుంట్ల సుజిత్ రావు ని వాసంలో అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావుకు నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ కు శు భాకాంక్షలు తెలిపి పూలమాల శాలువాలతో సత్కరించారు. మంత్రి శ్రీధర్ బాబు టి పిసిసి డెలిగేట్ సుజిత్ రావులకు గోవ ర్ధన్ ధన్యవాదాలు తెలిపారు.

## చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శిగా నియామకం



**తొలి అక్షరం/కోరుట్ల నవంబర్ 13:** మెట్ పల్లి తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గం లోకి జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంకు చెందిన రాష్ట్ర కమిటీ కార్యదర్శి గా జడల తిరుపతి ని నియమిస్తూ ఉత్తర్వులు జా రిచే సింది.మరియు( కోరుట్ల నియోజక వర్గ చేనేత ఐక్య వేదిక ఇన్చార్జి ) గా అదనపు భాధ్యతలు హైదరా బాదు నుండి తెలంగాణ చేనేత ఐక్య వేదిక అధ్యక్షులు రాపోలు వీర మోహన్ నియమిస్తూ ని యామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామక పత్రాన్ని 15 తేదీ తర్వాత రాష్ట్ర ముఖ్య సమావేశం లో అందజేస్తామని తెలిపారు. నూ తనంగా రాష్ట్ర చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శిగా నియామకం చే సిన రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీ రమోహన్ కి జడల తిరుపతి కృ తజ్ఞతలు తెలియజేశారు.

## గంజాయి తరలిస్తున్న యువకులను అరెస్ట్ చేసిన పోలీసులు



**తొలి అక్షరం/కోరుట్ల, నవంబర్ 13:** జగిత్యాల జిల్లా మల్లాపూర్ రత్నాపూర్ శ్మశాన వాటికలో ఇద్దరు యువకులు గంజాయి సేవిస్తున్నారనే సమాచారం తెలుకున్న సీఐ నిరంజన్ రెడ్డిఎస్సై కిరణ్‌కుమార్‌లు సిబ్బందితో శ్మశాన వాటిక కుచేరుకున్నారు. కుస్తాపూర్ గ్రామానికి చెందిన కండెల రవితేజ రత్నాపూర్ గ్రామానికి చెందిన సుద్ద పెల్లి సాయికుమార్ ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించ గా వీరు గత కొంతకాలంగా నరేష్ అనే వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి చిన్నచిన్న కవర్లో చుట్టి 500 రూపాయల చొప్పున ఒక పాకెట్ అమ్ముతూ పట్టుపడ్డారని తెలిపా రు. వీరి వద్ద నుండి 200 గ్రాముల గంజాయిని స్వాధీనపరుచుకొని ఇరువురి పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీ ఐ తెలిపారు. గంజా యి అమ్మినా తాగినా చర్యలు తీసుకుంటామని సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

## దాడి ఘటనలో గాయపడ్డ స్పెషల్ ఆఫీసర్ పరామర్శ..

**తొలి అక్షరం/కొడంగల్:** వికారాబాద్ జిల్లా కొడంగల్‌లోని దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో జరిగిన దాడి ఘటనలో గాయపడిన కె ఎ డి ఎ (కొడంగల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) – స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి ని ఎల్బీనగర్ – బైరాముల్ గూడలోని లక్ష్మీ నరసింహ కాలనీలోని వారి నివాసం హర్ష నిలయంలో పరమర్శించిన రాష్ట్ర మంత్రులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు,శ్రీ దామోదర్ రాజనర్సింహ.



## గని ప్రమాదంలో మరణించిన కార్మిక కుటుంబాలకు మ్యాచింగ్ గ్రాంట్ చెక్కు అందజేత...



తొలి అక్షరం/రామగిరి:రామగుండం-3 ఏరియా లోని ఓసిపి-2 ఉపరితల గని ప్రమాదంలో మరణించిన ఉప్పుల వెంకటేశ్వర్లు,గాదం విద్యాసాగర్ ల కుటుంబ సభ్యులకు 20 లక్షల రూపాయల మ్యాచింగ్ గ్రాంట్ చెక్కులను బుధవారం నాడు జి.యం. కార్యాలయంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అందజేశారు. సింగరేణి ఉద్యోగుల చందా రూపంలో వచ్చినటువంటి పది లక్షల రూపాయలకు అదనంగా మ్యాచింగ్ గ్రాంట్ రూపంలో పది లక్షల రూపాయలను సింగరేణి సంస్థ యాజమాన్యం అందజేస్తుందన్నారు.ఈ డబ్బులను కుటుంబ సభ్యులు అవసరాల మేరకు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలోఎస్ఓటుజిఎం జి.రఘుపతి,గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి,కోట రవీందర్ రెడ్డి,అధికారుల సంఘం ప్రతినిధి జి.శ్రీనివాసరావు,ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి గుర్రం శ్రీహరి,సంక్షేమాధికారి బి.మురళి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ చేస్తున్న కృషి..

### చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకుల దుష్ప్రచారం మానుకోవాలి...!





తొలి అక్షరం/గోదావరిఖని: రామగుండం నియోజక వర్గం ఒకప్పటి మేడారం నియోజక వర్గం ఈ నియోజక వర్గంలో ఇప్పటి రామగుండం నియోజక వర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలువక సుమారు 30 సంవత్సరాల కాలం రాష్ట్రం లో కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి గెలువకపోవడం గత ఏడాది చివరలో జరిగిన శాసన సభ ఎన్నికల్లో రామగుండం నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఇక్కడి ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించారు, తనను గెలిపించిన ప్రజల ను గెలిపించాలని రామగుండం నియోజకవర్గం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అన్ని వర్గాల ప్రజలకు వెన్నుదన్నుగా ఉంటూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు.అత్యధిక నిధులను మంజూరు సాధించి ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రి శ్రీధర్ బాబు ను ఇక్కడికి ఆహ్వానించి అభివృధి పనులకు శ్రీకారం చుట్టారు నిత్యం ఇక్కడి ప్రాంతానికి ప్రజలకు మంచి జరగాలని రాష్ట్ర ప్రభుత్వం అధి నేతలను ఒప్పించి పరిశ్రమలు అత్యధికం గా నిధుల కోసం కోసం నిర్విరామంగా కృషి చేస్తుంటే రాజ్ ఠాకూర్ ను చూసి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. అనునిత్యం శ్రీధర్ బాబు సహకారం ఇతర ప్రభుత్వ పెద్దల అండ దండలు మెండుగా ఉన్న రాజ్ ఠాకూర్ చేస్తున్న కృషి ఈ నియోజక వర్గం అభివృద్ధి లో రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నియోజక వర్గం గా ఉంటుంది అనడం లో ఎలాంటి సందేశం లేదు ఇది ఇక్కడ అన్ని వర్గాల ప్రజలు ముక్త కంఠంతో అంటున్న మాట అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్య దర్శి మంతెన వెంకటేష్ అన్నారు. ఇప్పటి కైనా ఇక్కడ జరుగుతున్న అభివృద్ధినీ అడ్డుకునే విమర్శలు మానుకుని రామగుండం నియోజక వర్గ అభివృధి కోసం నగర అభివృద్ధి కోసం బాధ్యత ఉన్న ప్రతిపక్ష నాయకులుగా నిర్మాణాత్మక రీతిలో సలహాలు సూచనలు ఇవ్వాలి లేదంటే అభివృధి నీ అడ్డుకునే ప్రయత్నాలు ఈ విధంగా చేస్తే వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెపుతారు అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు,జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్య దర్శి మంథేన వెంకటేష్ ,పేర్కొన్నారు.

## జర్నలిస్ట్ కాలనీ విద్యుదీకరణ పనులకు 5లక్షలు మంజూరు

**● చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ ● అడిగిన వెంటనే స్పందించిన సత్యవతిరాథోడ్‌కు కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్ట్‌లు..**

తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా, నవంబర్13 : కేంద్రంలో గత ప్రభుత్వపాలనాకాలంలో 58మంది జర్నలిస్ట్ లకు ఇంటి స్థలాలను ప్రభుత్వం మంజూరు చేసింది. కానీ కాలనీలో విద్యుదీకరణ పనులు జరగకపోవడంతో జర్నలిస్ట్ లు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ కు వివరించిన జర్నలిస్ట్ లు ఆమెకు వినతిపత్రాన్ని అందజేశారు. జర్నలిస్ట్ ల విజ్ఞప్తి పై తక్షణమే స్పందించిన ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ తన నిధులు నుండి రూ.5లక్షలు మంజూరు చేస్తానని, భవిష్యత్ అవసరాలను బట్టి మళ్ళీ కూడా సహాయం చేస్తానని మాట ఇచ్చారు.జర్నలిస్ట్ ల విజ్ఞప్తి ని పరిశీలించి రూ.5లక్షల నిధులు విడుదల చేసిన మాజీమంత్రి సత్యవతిరాథోడ్ కు జర్నలిస్ట్ లు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జర్నలిస్ట్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు చిర్రగోని ఉదయధీర్, ప్రధానకార్యదర్శి జిల్లెలమూడి మురళీమోహన్, కోశాధికారి జంపాల శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



తొలి అక్షరం/చిట్యాల, నవంబర్ 13 : ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ,ఈ దాడిని అంబేద్కర్ యువజన సంఘం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య తెలిపారు. చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ తో కలిసి మల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దళిత బడుగు బలహీన వర్గాల పై మహిళలపై జరుగుతున్న సంఘటనలు అరికట్టడంలో విఫలం కావడం వల్ల వికారాబాద్ జిల్లా లగ్గిచర్ల గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యనాయక్ లపై గ్రామస్తులు దాడులు చేయడం జరిగిందని చెప్పారు. లగ్గిచర్ల గ్రామ ప్రజలతో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లతో పాటు రెవెన్యూ అధికారులు , సిబ్బంది వారి అభిప్రాయాలను సేకరిస్తుండగా దురుద్దేశం పూర్వకంగా కొంతమంది దాడులకు పాల్పడినట్లు ఉందని,వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## బిర్యాని మధుప్రియ సంతోష్ ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



తొలి అక్షరం/ముత్తారం: బుధవారం ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిర్యాని దేవకి-శివకుమార్ ముదిరాజ్ కూతురు మధుప్రియ-సంతోష్ ముదిరాజ్ ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొని, కాబోయే నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్తారం మండలం మాజీ జెడ్పిటిసి చొప్పరి ప్రేమలత - సదానందం ముదిరాజ్ మరియు మంథని నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి ముస్త్యల శ్రీనివాస్,సిఎన్సి టౌన్ అధ్యక్షులు కాటం సత్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరేల్లి కొమరయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు మోత్కూరి అవినాష్ గౌడ్,అరేల్లి మహేందర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్- 3 పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

**● 18 పరీక్షా కేంద్రాలలో 8 వేల 947 మంది అభ్యర్థులకు ఏర్పాట్లు ● గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**




తొలి అక్షరం/పెద్దపల్లి, నవంబర్ -13: జిల్లాలో గ్రూప్ 3 పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ టిజిపిఎస్సి గ్రూప్ -3 పరీక్షా ఏర్పాట్లు, సన్నద్ధతపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,షెడ్యూల్ ప్రకారం నవంబర్ 17 ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 వరకు రెండు సెషన్లు, నవంబర్ 18న ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు గ్రూప్ 3 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పక్కాగా జరగాలని అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. గ్రూప్ 3 పరీక్షను పెద్దపల్లి జిల్లాలో మొత్తం 8 వేల 946మంది అభ్యర్థులు పాల్గొంటున్నారని వీరి కోసం 18 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి 3 పరీక్ష కేంద్రాలకు తహసిల్దార్ ఆధ్వర్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసామని, పారదర్శకంగా పరీక్షలు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి 150 మంది అభ్యర్థులకు ఒక జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ సిబ్బందిని ఐడెంటిఫికేషన్ అధికారులు గానీ నియమించామని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా పరిశీలించి పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. విద్యుత్ సరఫరాపరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8.30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1.30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎవరిని అనుమతించడం జరగదని, ఈ అంశాన్ని అభ్యర్థులకు చేరేలా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సుడా మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష సమావేశం...

తొలి అక్షరం/కరీంనగర్, నవంబర్13: జిల్లా కేంద్రంలోని నగరపాలిక కార్యాలయంలో ఉన్న సుడా (శాతవాహన అర్బన్ డెవలప్ మెంట్) కార్యాలయంలో 2041 సంవత్సరం వరకు పెరిగే జనాభాకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించే మాస్టర్ ప్లాన్ తయారీపై స్టేక్ హోల్డర్స్ మీటింగ్ నిర్వహించారు. కలెక్టర్ పమేలా సత్పతి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు), నగరపాలిక కమిషనర్ చాహత్ బాజ్ పేయి, సీపీఓ కోటేశ్వరరావు, డీటీ సీపీఓ ఆంజనేయులు పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా డీడీఎఫ్ కన్సల్టెన్సీ న్యూఢిల్లీ వారు 2041-మాస్టర్ ప్లాన్ పై ప్రజెంటేషన్ ఇచ్చారు.దీనిపై మార్పులు, చేర్పులకు వివిధ శాఖల నుంచి సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు.తుది మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసి త్వరలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించనున్నట్లు పేర్కొన్నారు. రెసిడెన్షియల్, కమర్షియల్ , ఇండస్ట్రియల్ జోన్ల విభజన, నేషనల్ హైవే, జాతీయ రహదారి తదితర అంశాలపై చర్చించారు.సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ..సూడా చైర్మన్ మాట్లాడుతూ కరీంనగర్ నగరం రోజురోజుకు విస్తరిస్తుందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కార్పొరేషన్ నుంచి గ్రేటర్ కరీంనగర్ దిశగా అడుగులు పడుతున్నాయని అన్నారు. జనాభా పెరిగినప్పటికీ మౌలిక సదుపాయాల కల్పనలో 2041 వరకు అమలు చేసేలా సరికొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటివరకు సుడా పరిధిలో కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు కొత్తపల్లి మున్సిపాలిటీ ఉండగా.. ఇప్పుడు కొత్తగా హుజురాబాద్, చొప్పదండి, జమ్మికుంట మున్సిపాలిటీలు, 147 గ్రామాలు వస్తాయన్నారు.దీనిపై త్వరలో పబ్లిక్ రిప్రజెంటివ్స్ తో సమావేశం నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు, పరిశ్రమల శాఖ అధికారులు, కొత్తపల్లి మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్, కొత్తపల్లి, కరీంనగర్ మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న సునీత మహేందర్ రెడ్డి...



తొలి అక్షరం/హైదరాబాద్: వికారాబాద్ జిల్లా తాండూరు మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు, సంగం కలాం సర్పంచ్ శ్రీ మేఘనాథ్ గౌడ్, నిహతి వివాహ వేడుక తాండూర్ పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్లో బుధవారం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జెడ్పి మాజీ చైర్ పర్సన్ శ్రీమతి పట్నం సునీత మహేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో హైదరాబాద్ డిసిసిబీ ఉపాధ్యక్షులు రవి గౌడ్, తాండూర్ మాజీ ఎంపీపీ అనిత రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. అలాగే హైదరాబాదులో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఆటో జేఏసీ సమావేశం..



తొలి అక్షరం/ఇల్లందు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గ టీ ఆటో జేఏసీ సమావేశం సైదులు అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ హాజరై మాట్లాడారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చనిపోయిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు 25 లక్షల రూపాయల నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి ఉపాధి, 1000 కోట్లతో ఆటో సంక్షేమ బోర్డును, 8000 ఉన్న ఇన్సూరెన్స్ వెయ్యి రూపాయలకు తగ్గించాలని తదితర డిమాండ్స్ తో సమావేశం కొనసాగింది. అనంతరం ఇల్లందు నియోజకవర్గ 8 మెన్ కమిటీ కుంట నవాబ్, కొండపల్లి మాదారమ్మ, సముద్రాల తిరుమలరావు, మడ్డి మల్లేష్, ఎస్ కే సలీం, గుడివాడ చిన్నయ్య, బల్లెం కిషోర్,తాండ్ర విజయ్ లను నియమించడం జరిగింది. కమిటీకి సూచన ఇల్లందు నియోజకవర్గంలోని పక్క మండలాలకు ఉద్యమాన్ని విస్తరించగలరు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం...

**● ఆదుకున్న బిఆర్ఎస్ నాయకులు**

తొలి అక్షరం/అశ్వరావుపేట, నవంబర్ 14 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం ఆసుపాక గ్రామంలో రెండు రోజుల క్రితం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరిల్లు దగ్ధం అయ్యి నిర్వాసితులైన పింగుల రాము కుటుంబాన్ని ఆదుకున్న బి ఆర్ఎస్ నాయకులు .బాధితుల కుటుంబానికి నిత్యవసర సరుకులు 50కేజి ల బియ్యం, వంట సామాగ్రి, బట్టలు, దుప్పట్లు, కూరగాయలు పంపిణీ చేశారు.ఈ బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి డబల్ బెడ్ రూమ్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. బిర్రం వెంకటేశ్వరరావు, కాసాని చంద్ర మోహన్ ,లోకం సాంబశివరావు,నల్లపు రామారావు, ఉప్పల ప్రసాద్,ఉప్పల మురళీ,ముస్తఫా డాక్టర్,బయ్య సత్యనారాయణ, అచ్చే నాగేంద్రరావు, పాయం దుర్గారావు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర నాయకుల పరామర్శ

తొలి అక్షరం/చిట్యాల, నవంబర్ 13 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన కోడెల నర్సయ్య గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియా జేసిన బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ వైస్ ఛైర్మెన్ నాగపురి రాజమౌళి గౌడ్ ఆయన వెంట బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు తీగల జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ హెల్త్ సెంటర్‌లో హెల్త్ కార్డ్ క్యాంప్ కార్యక్రమము నిర్వహణ

తొలి అక్షరం/కరీంనగర్ టౌన్, నవంబర్ 13: కరీంనగర్ పట్టణంలోని 5, 27 డివిజన్ లలోని అర్బన్ హెల్త్ సెంటర్ లో మాజీ డిప్యూటీ మేయర్ మహ్మద్ అబ్బాస్ సమీ ఆధ్వర్యంలో హెల్త్ కార్డ్ క్యాంప్ కార్యక్రమమును నిర్వహించారు. మహ్మద్ అబ్బాస్ సమీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్త్ కార్డును తీసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో అజర్ దబీర్ కో కార్పొరేటర్. మజర్ బాబా. వసీం. నౌషాద్ పాల్గొన్నారు.

